


నేటి దినపత్రిక
# సూర్య
www.suryatelugudaily.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, మహబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ
బుధవారం 29, నవంబర్ 2023



# కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని
# ఆమరణ నిరహార దీక్ష కు కూర్చున్న

- ఇందిరమ్మ రాజ్యం సక్కదనం ఉంటే ఎన్టీ రామారావు కొత్త పార్టీ ఎందుకు తెచ్చినారు?
- తెలంగాణ ఉద్యమంలో కాల్పించి, రాళ్ళతో దాడి చేసిన కాంగ్రెస్ పార్టీ వాళ్ళు ఎమ్మెల్యేలు గా పోటీ చేస్తున్నారు
- ఇప్పటికే ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇస్తాం ఆటోలకు ఫిట్నెస్ రద్దు చేస్తాం
- వరంగల్ లో టెక్స్టైల్, ఐటీ ,ఇతర పరిశ్రమలతో త్వరలో లక్షకు మందికి పైగా ఉపాధి కల్పన
- బీసీ బిడ్డలైన వినయ్ భాస్కర్, నరేందర్ లను బీసీ ప్రజలు, నగర ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించండి
- వరంగల్ ప్రజా ఆశీర్వాధ సభలో తెలంగాణ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖరరావు

2 లో..




**వరంగల్ పశ్చిమ, సూర్య (మేజర్ న్యూస్):** వరంగల్ పశ్చిమ, తూర్పు నియోజకవర్గాల బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు గెలుపు కోసం కెఎంసి లో వరంగల్ ప్రజా ఆశీర్వాధ సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖరరావు హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో అనేక కీలక ఘట్టాలకు ప్రధాన వేదికగా వరంగల్ నిలిచిందన్నారు.అతి భారీ బహిరంగ సభ తెలంగాణ ఉద్యమంలో వరంగల్ లోనే జరిగింది అన్నారు.చెరువులు బాగు చేసుకునే కార్యక్రమానికి మిషన్ కాకతీయ అనే పేరు పెట్టడం, తెలంగాణ రాజ ముద్రలో కాకతీయ కళా తోరణం ని పొందుపరచడం కాకతీయ రాజులకు తెలంగాణ ప్రజలు అర్పించిన నిజమైన నివాళి అని గుర్తు చేశారు.

## ఎన్నికల దృష్ట్యా వైన్, బార్ షాపులు మూసివేత

ఎన్నికలు ముగిసిన తర్వాత యధాతధంగా నిర్వహించవచ్చు
ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ స్వరూప



2 లో..

## పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు చేసాం



3 లో..

# తెలంగాణ ఉద్యమంలో అనేక కీలక ఘట్టాలకు ప్రధాన వేదిక వరంగల్

ఉద్యమాన్ని తలకెత్తుకున్న సందర్భంలో నిండు మనసుతో ఆశీర్వదించిన ప్రజాకవి కాళోజీ, అండగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ లకు నేను ఋణపడి ఉన్నానని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఎన్నికల్లో ప్రచార సభలలో వరంగల్ ప్రజా ఆశీర్వాధ సభ 95 వది అని, ఎన్నికల సమయంలో ఎందరో వ్యక్తులు పోటీ చేస్తారు బీఆర్ఎస్ నుండి వరంగల్ పశ్చిమ లో వినయ్ భాస్కర్, తూర్పు నుండి నరేందర్ ఇతర పార్టీల నుండి , స్వతంత్ర అభ్యర్థిగా ఎవరో ఒకరు పాల్గొంటారు. అభ్యర్థుల గుణము, గణము, ఆ అభ్యర్థి గెలిస్తే ఏం చేస్తాడు, గెలిపిస్తే ఏం చేసిండు అనేది మీరు తప్పక విచారణ చేయాల్సిందేనని తెలిపారు. వాళ్ళ వెనకాల ఉన్న పార్టీల నడవడిక, పార్టీ చరిత్ర, ప్రజల ఎడల ఉన్న ప్రతీదీ పరిగణనలోకి తీసుకోవాలి అని హితవు పలికారు. నవంబర్ 30 న ఎన్నికలు, డిసెంబర్ 3న ఫలితాలు అప్పుడే దుకాణం మొదలవుతుంది అసలైంది మీరు ఎవరికి ఓటేస్తే మన తలరాత 5ఏళ్ళు అభివృద్ధి ఆధారపడి ఉంటుంది అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ కోసం, తెలంగాణ రాష్ట్రం సాధించడం కోసం, తెలంగాణ ప్రజల హక్కులను కాపాడటం కోసం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్ళు పరిపాలించిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీ పరిపాలించిన 10 ఏళ్ళ చరిత్రను ప్రజలే బేరీజు వేసుకోవాలి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యం తెస్తాం అంటున్నారు. అసలు ఇందిరమ్మ రాజ్యం ఎవరికి కావాలి అన్నారు. ఇందిరమ్మ రాజ్యం సక్కదనం ఉంటే ఎన్టీ రామారావు కొత్త పార్టీ ఎందుకు తెచ్చినారు? 2 రూపాయలకు కిలో బియ్యం ఎందుకు ఇచ్చే అవసరం ఉండే అన్నారు. ఇందిరమ్మ రాజ్యం లో సగం కాలిన కడుపులు, ఎన్కౌంటర్ లు, చీకటి రాజ్యం, ఎమర్జెన్సీ కదా అన్నారు. మళ్ళా ఇందిరమ్మ రాజ్యం ఎందుకు? మళ్ళీ చీకటి రాజ్యం ఎమర్జెన్సీ కాదు కదా కావాల్సింది అన్నారు. కాంగ్రెస్ హయాంలో 200 పెన్షన్ ఇచ్చి వొదిలేస్తే తెలంగాణ వచ్చిన తర్వాత 2014




లో మన ప్రభుత్వం 1000 నుంచి మొదలు పెట్టి రెండవ హయాంలో 2000 రూపాయలు చేసాం మళ్ళీ గెలిచాక 5వేల రూపాయలకు తీసుకువెళ్తాం అని హామీ ఇచ్చారు. మన దేశంలో తలసరి ఆదాయంలో తెలంగాణ నెంబర్ 1 స్థానంలో వుంది అన్నారు. కంటి వెలుగు ద్వారా 3 లక్షల మందికి పరీక్షలు చేయించి, 80 లక్షల మందికి ఉచితంగా అద్దాలు అందించడం జరిగింది అన్నారు. పేదింటి ఆడబిడ్డ పెళ్లి కి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా పేద కుటుంబాలను ఆదుకుంటుంది అన్నారు. అమ్మ ఒడి వాహనం ద్వారా పరీక్షలు చేయించి తీసకొచ్చి మళ్ళీ అదే వాహనంలో ఇంటికి తీసుకెళ్ళడం, ప్రస్తావిస్తే కేసీఆర్ కిట్ అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది అని అన్నారు. 1969 లో ఉద్యమం వస్తే ఇదే కాంగ్రెస్ పార్టీ 400 మందిని కాల్చి చంపింది. మళ్ళీ 2001 లో టీఆర్ఎస్ ఉద్యమం మొదలు పెడితే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లోకి వస్తే ప్రకటిస్తే మద్దతు ప్రకటిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక కూడా రాష్ట్రం ఇవ్వలేదు అని అన్నారు. ఉద్యమాన్ని మలినం చేసే ప్రయత్నం చేశారు అయినా చలించకుండా కాకతీయ యూనివర్సిటీ కి వచ్చి విద్యార్థుల మధ్య కూర్చుని కేసీఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో అని ఆమరణ దీక్ష కు కూర్చుంటే మళ్ళీ హామీ ఇచ్చి ఏడాది కాలం గడిపిల్లు అయిన ఇవ్వకుంటే తెలంగాణ ప్రజలు సకలజనుల సమ్మె చేస్తే, 33 రాష్ట్రాల మద్దతు వస్తే అప్పుడు దిగొచ్చింది కాంగ్రెస్ పార్టీ అని ఉద్యమ చరిత్ర గుర్తు చేశారు. తెలంగాణ ను అన్ని రకాలుగా అరిగోసపెట్టి, ఏడిపించింది, 1956 లో ఉన్న తెలంగాణ ను ఊడగొట్టింది ఉద్యమం వస్తే కాల్చి చంపించింది తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఆనాడు ఉద్యమంలో రాళ్ల దాడి చేసినోల్లు, తుపాకుల దాడి చేసినోల్లు ఇప్పుడు మళ్ళి ఎమ్మెల్యే లకు పోటీల నిలబడుతున్నరు అని అన్నారు. వరంగల్ సిటీ లో గతంలో నీళ్ళు 3, 4 రోజులకు ఒకసారి వస్తే ఇప్పుడు మిషన్ భగీరథ తో నీళ్ళు బ్రహ్మాండంగా వస్తున్నాయన్నారు. ఇదే వరంగల్ సిటీలో అజాంజహి మిల్లును అమ్మింది కాంగ్రెస్ ప్రభుత్వం. మా పాత గౌరవం మళ్ళీ మాకు కాలి అని ఎమ్మెల్యే లు వస్తే గీసుగొండ ప్రాంతంలో మెగా టెక్స్టైల్ పార్కు పెట్టడం జరిగింది అని పెద్ద కంపెనీలు ద్వారా త్వరలో లక్షకు పైగా మందికి ఉపాధి లభించబోతుంది అన్నారు. ప్రభుత్వ భూముల్లో ఇప్పటికే గుడిసెలు వేసుకున్న వాళ్లకు పట్టాలు ప్రభుత్వం ఏర్పడ్డాక ఇస్తా అని హామీ ఇచ్చారు. ఇప్పుడు వరంగల్ మహానగరంలో రోడ్ల అభివృద్ధి జరుగుతుందని, రెసిడెన్షియల్ స్కూల్ల అభివృద్ధి, జరుగుతుందని అన్నారు. కాళోజీ హెల్త్ యూనివర్సిటీ ని వరంగల్ లో పెట్టడం జరిగింది. బైపాస్ రోడ్డు తో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మరో రింగ్ రోడ్డు తెస్తాం అన్నారు. ఐటీ లో హైదరాబాద్ తర్వాత వరంగల్ కు ప్రాధాన్యత వస్తోంది అన్నారు. పరిశ్రమలు, పెట్టుబడులతో వరంగల్ మహానగరం తెలంగాణ ప్రభుత్వం లో అభివృద్ధి చెందుతున్న ఘనత బీఆర్ఎస్ పార్టీ ది అని అన్నారు. వరంగల్ పశ్చిమ, తూర్పు ఎమ్మెల్యే లను గెలిపియ్యడానికి 24 అంతస్తులతో హైదరాబాద్ లో కూడా లేని 14 మల్టీ సూపర్ స్పెషాలిటీ లతో భారతదేశంలో ఎక్కడా లేని పెద్ద ఆసుపత్రి చాలదా అన్నారు. వినయ్ భాస్కర్, నరేందర్ లు బీసీ బిడ్డలు అని, దాస్యం మా ధైర్యం అని ఆటోలకు వెనకాల రాసుకుంటరటా అంత మంచిగా కార్మికులతో మమేకం అవ్వడం గొప్పతనం అని కొనియాడారు. నరేందర్ ఒక సామాన్య కుటుంబంలో నుండి వచ్చిన వ్యక్తి ప్రజల పనిచేస్తున్న వ్యక్తులను ఇద్దరిని బీసీ ప్రజలు, నగర ప్రజలు మద్దతు ప్రకటించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. వరంగల్ నగర అభివృద్ధికి ఐటీ, విద్యుత్, పెద్ద పెద్ద పరిశ్రమలు తీసుకొచ్చి, ఉపాధి లభించే విధంగా హామీ ఇస్తున్నా అని వరంగల్ ను సుందర నగరంగా తీర్చి దిద్దుకుందాం అని ప్రజలు మేలుకొని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్, నన్నపనేని నరేందర్, మంత్రివర్యులు సత్యవతి రాథోడ్, వరంగల్ పార్లమెంట్ సభ్యులు పసునూరి దయాకర్, తెలంగాణ రాష్ట్ర శాసనమండలి ఉపాధ్యక్షులు బండా ప్రకాశ్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మాజీ స్పీకర్, ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, ఖాదీ బోర్డు చైర్మన్ ఎండీ మౌలానా, కార్పోరేషన్ ఛైర్మన్లు బొల్లం సంపత్ కుమార్, నాగుర్ల వెంకటేశ్వర రావు, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ సుందరరాజు యాదవ్, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, మాజీ మంత్రి వర్యులు పొన్నాల లక్ష్మయ్య, డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీమ్, డీసిఎమ్ఎస్ ఛైర్మన్ రామస్వామి నాయక్, రైతు జిల్లా కోఆర్డినేటర్ లలితా యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు సహోదర్ రెడ్డి, బాబురావు, తాళ్ళపల్లి జనార్ధన్ గౌడ్, ఏనుగుల రాకేష్ రెడ్డి, విద్యా సాగర్,పద్మావతి , నగర కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల దృష్ట్యా వైన్, బార్ షాపులు మూసివేత

వర్ధన్నపేట నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య ):
2023 నవంబర్ 30న జరుగు ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వైన్ షాపులను, బార్ అండ్ రెస్టారెంట్లను 48 గంటలు పాటు మూసి వేస్తున్నట్లు వర్ధన్నపేట ఎక్సైజ్ సీఐ స్వరూప తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ స్వరూప మాట్లాడుతూ నవంబర్ 30న ఎన్నికలు జరుగుతున్నందున ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎన్నికలకు 48 గంటల ముందు వైన్స్, బార్ అండ్ రెస్టారెంట్ షాపులను మూసి ఉంచాలి కాబట్టి వర్ధన్నపేట పరిధిలోని అన్ని వైన్స్ బార్ అండ్ రెస్టారెంట్ షాపులను మూసివేయడం జరిగిందని అన్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత షాప్ లను యధావిధిగా తెరిచి నడుపుకోవచ్చునని తెలిపారు. ఈ 48 గంటలు ఎలాంటి మద్యం విక్రయాలు జరిగిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సత్యానందం మృతి...

### పార్థివ దేహాన్ని సందర్శించిన భరత్ చందర్ రెడ్డి...



కేసముద్రం,నవంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, ధన్నసరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరికంటి సత్యానందం మంగళవారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతి చెందినట్లు మృతుని బంధువులు తెలిపారు. విషయం తెలుసుకున్న డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి, పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేశారు. సత్యానందం పార్థివదేహాన్ని సందర్శించిన వారిలో భరత్ చందర్ రెడ్డి వెంట మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, సింగిల్ విండో మాజీ చైర్మన్ బండారు వెంకన్న, మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్, ధన్నసరి ఎంపిటిసి ధరావత్ బాలునాయక్, పోలేపాక నాగరాజు, మహమ్మద్ అయుబ్ ఖాన్, విజేందర్ రెడ్డి, రషీద్ ఖాన్, వెంకట్ రెడ్డి తో పాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

## ఓటేయండి... ఓటేయండి

### అమ్మ నాన్న ఓటేయండి..
### అవగాహన ర్యాలీ...



కేసముద్రం,నవంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య):
మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలం నర్సింహులగూడెం గ్రామంలో ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు,గ్రామ ఓటర్లను చైతన్య పరిచేందుకు వివిధ రకాల ప్లకార్డులు చేబూని నీ ఓటు మా ప్రగతికి చోటు... ఓటెయ్యండి.. ఓటేయండి.. అమ్మా నాన్న 30వ తారీఖున ఓటెయ్యండి అంటూ మంగళవారం గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామంలో అందుబాటులో ఉన్న ఓటర్లతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మహాత్మా జ్యోతి రావ్ పూలే వర్ధంతి సదర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొడిపాక రమేశ్, సహ ఉపాద్యాయుడు పెరుమాండ్ల ప్రభాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన ప్రచార పర్వం

**సీరోల్ నవంబర్ 28: మేజర్ న్యూస్ (సూర్య)**

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఈ రోజు ఎన్నికల ప్రచారానికి తెరపడింది. అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు జోరుగా ప్రచారం నిర్వహించారు. రానున్న రెండు రోజులు చాలా కీలకంగా మారునున్నాయి. అభ్యర్థుల భవితవ్యం డబ్బు, మద్యం ప్రలోభాలపై ఆధారపడి ఉండవచ్చని అంచనా

## అందరూ ఒక్కటే కదులుతున్న గులాబీ దళం

### ఎన్నికలలో తిరుగులేని మెజారిటీతో గులాబీ జెండా ఎగురుతుంది.....

**...గ్రామ శాఖ అధ్యక్షులుఆదిరెడ్డి**

నెల్లికుదురునవంబర్ 28 మేజర్ న్యూస్(సూర్య) ఎలక్షన్ కోడ్ వెలువడిన నుండినిరంతరం కొనసాగుతున్న ప్రచారాలలో ప్రజలందరూ ఒక్కటే జరిగిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఎన్నికలలో తిరుగులేని మెజారిటీతోమానుకోటగడ్డపై గులాబీ జెండా ఎగురవేస్తామని గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టిముక్కుల ఆదిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోగ్రామ శాఖ అధ్యక్షులుగొట్టిముక్కుల ఆదిరెడ్డి ఆధ్వర్యంలోటిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శివెన్నాకుల శ్రీనివాస్ తో కలిసి కారు గుర్తుకు ఓటెయ్యాలి అంటూఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలందరూఅభివృద్ధి వైపేఉన్నారని,మోసపూరిత వాగ్దానాలను,ఆశ పూరిత ప్రలోభాలకు ఓట్లు అమ్ముకోమని అంటున్నారని అన్నారు. ఎన్ని పార్టీలు వచ్చిన ఎంతమంది నాయకులువచ్చిన బిఆర్ఎస్ చేసిన అభివృద్ధిమరెవరు చేయలేదని,ప్రజలందరూ ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని కారు గుర్తుకు ఓటెయ్యాలని అన్నారు. ఓటుకు అర్హులైన వారందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని,ఓటు వేయడం బాధ్యతగా భావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలోపట్టణ ప్రధాన కార్యదర్శిహెచ్ అశ్విన్,పులి రామచంద్రు,సలుగు శ్రీనివాస్,గుగులోతు కుమార్,బిచ్చ నాయక్,ఆకుల రమేష్,గడ్డం వెంకన్న,కందగట్ల వెంకటేష్,మస్కపురి రమేష్,తదితరులు ఉన్నారు.



# పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు చేసాం







**-జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక**

**మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్,28. మేజర్ న్యూస్ (సూర్య):**
రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కు అన్ని ఏరాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక తెలిపారు.మంగళవారం ఐ.డి.ఓ.సి.లోని కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కేంద్ర రాష్ట్ర ఎన్నికల అధికారులు జిల్లా ఎన్నికల అధికారులతో పోలీస్ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ పంపిణీ, కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టామన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్ సర్వేలన్స్ టీమ్స్ పర్యటిస్తున్నాయని, ఎన్నికలలో పోలింగ్ కు వినియోగించే వాహనాలకు జి.పి.ఎస్. ఏర్పాటు చేశామన్నారు.పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసామన్నారు. ఎన్నికల్లో ఏర్పాటు చేసే రూట్ ఆఫీసర్లు, పోలింగ్ సిబ్బంది వాహనాలకు జి.పి.ఎస్. ను వినియోగిస్తున్నమన్నారు.జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ నివేదిస్తూ... సాయంత్రం 5గంటలనుండి ప్రచారాన్ని నిలిపి వేయించడం జరుగుతుందన్నారు. నిఘా పెంచామని, నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్, ఎన్నికల తహసీల్దార్ పవన్ కుమార్, సిబ్బంది రంజిత్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి కొనసాగుతున్న వలసల పర్వం

### ఎన్నికలలో గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలి

### వరంగల్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీపాది సతీష్



వర్ధన్నపేట నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య ): వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని కట్రియాల గ్రామం నుండి వరంగల్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీపాది సతీష్, వర్ధన్నపేట కాంగ్రెస్ కిసాన్, మైనార్టీ సెల్ విభాగం అధ్యక్షులు గుజ్జ రవీందర్ రెడ్డి, అక్బర్, కట్ర్యాల గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి సతీష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి సుమారు 250 మంది కార్యకర్తలు వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు వీరికి నాగరాజు కండువాప్పి పార్టీలోకి ఆహ్వానించినారు. పార్టీలో చేరిన వారిలో మాజీ వర్ధన్నపేట ఎమ్మెల్యే కంటెస్టెండ్ అభ్యర్థి, వరంగల్ జిల్లా సిపిఐ నాయకులు చెంగల సమ్మయ్య, మూడవ వార్డ్ మెంబర్ మునిగాల పద్మ సమ్మయ్య దంపతులు, కురుమ సంఘం పెద్దమనిషి చెవ్వుల్ల బొందలు, గజ్జల రాజు తదితరులు చేరినారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు శ్రీపాది సతీష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో లోని ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త కె ఆర్ నాగరాజు గెలుపు కోసం కృషిచేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టీపిసిసి మెంబర్ బండి సుధాకర్, వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం జిల్లా కార్యదర్శి గజ్జల సదయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు మిట్టపల్లి వెంకన్న, కట్ట వెంకటయ్య, నక్క మల్లయ్య, తీగల సునీత, గజ్జల సంజీవ, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిని గెలిపించండి..

### పాలకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

దేవరుప్పుల నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య): ఎన్నికల ప్రచారం భాగంగా మంగళవారం చివరి రోజు కావడంతో బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దేవరుప్పుల మండల కేంద్రంలో ప్రచారం ఉత్సాహంగా సాగింది. మంగళహరతులు, డప్పుచప్పుళ్లు, కళాకారుల విన్యాసాలు, బతుకమ్మలు, కోలాటాలు జై బీఆర్ఎస్ జై దయన్న నినాదాలతో పూలు చల్లుతూ ఘన స్వాగతం పలుకుతూ హెూరెత్తించారు. మొదటగా కొత్తవాడ లోని గంగాదేవి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. పేదలకు అండగా ఉండే బీఆర్ఎస్‌ను గెలిపించాలని ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలుకరిస్తూ ఓటు అభ్యర్థిస్తూ రోడ్ షో నిర్వహిస్తూ గ్రామపంచాయతీ వద్దకు చేరుకోగా మంత్రి ఎర్రబెల్లిని



బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ పదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు పట్టంకట్టాలని ప్రజలను కోరారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వారి అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని ఆ ఫలాలు ప్రజలందరికీ అంది సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి పరిచారని కార్యకర్తలకు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజాసేవ చేశానని మరొక్క మారు నాకు అవకాశం ఇచ్చి ఆశీర్వదించి అధిక మెజారిటీతో గెలిపించినట్లయితే దేవరుప్పుల మండలాన్ని ఇంకా అభివృద్ధి పరుస్తానని మీ కష్టసుఖాలు పాలు పంచుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్ సుధాకరరావు, ఎన్నారై బీఆర్ఎస్ నాయకులు ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి జడ్పిటిసి పల్లా భార్గవి సుందర్ రాంరెడ్డి ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం స్థానిక సర్పంచ్ ఈదునూరి రమాదేవి నరసింహారెడ్డి ఎంపీటీసీ తోటకూరి రేణుక కిష్టయ్య మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ ఉప సర్పంచ్ తోటకూరి దశరథ ప్రజా ప్రతినిధులు మండల పార్టీ ముఖ్య నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు మహిళలు పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సంగెంలో కాళీ ప్రసాద్ గెలుపుకై బైక్ ర్యాలీ..

**బైక్ ర్యాలీని ప్రారంభించిన డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్..**



సంగెం:నవంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య):పరకాల నియోజకవర్గం బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు మంగళవారం సంగెం మండలంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ సంతోష్ కుమార్ మొదటగా ఎల్గూర్ రంగంపేట వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసిన తరువాత జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఎ ల్గూర్ రంగంపేటలో ప్రారంభమై మొండ్రాయి, ముమ్మిడివరం, నార్లవాయి, నల్లబెల్లి ,బాలు నాయక్ తండ, గుట్ట కింది తండ,పోచమ్మ తండా, విఆర్ఎన్ తండా, పల్లారుగూడ, వంజరపల్లి,చింతలపల్లి, కృష్ణానగర్ గ్రామాల మీదుగా బైక్ ర్యాలీ జోష్ గా కొనసాగింది. ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో ప్రజలందరూ బిజెపి పార్టీ వైపై చూస్తున్నారని ప్రజలందరి ఆదరాభిమానాలతో బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# నర్మెట్ట లో కేంద్ర బలగాలు 144 సెక్షన్ అమలు



**నర్మెట్ట ,నవంబర్, 28: మేజర్ న్యూస్ (సూర్య)**
ఈ నెల 30 తేదీన జరిగే ఎన్నికల్లో భాగంగా మంగళవారం సాయంత్రం5 గంటల వరకు ఎన్నికల ప్రచారం ముగిసింది. ఈ రోజునుంచి 144 సెక్షన్ నెల 30 తేదీ వరకు ఉంటుందని ఎక్కడ కూడా 4 వ్యక్తుల మించి ఉన్న వారి పై కఠిన చర్యలు ఉంటాయని ,గ్రామాల్లో ప్రచార రథాలు, పార్టి మీటింగ్ లు, ఏ లాంటివి అనుమతులు లేవని నర్మెట ఎస్సై కన్నెబోయిన శ్రీకాంత్ తెలిపారు.

# బైండోవర్ ఉల్లంఘించి మద్యం అమ్మకం

## లక్ష రూపాయల జరిమానా...

**జనగామ బ్యూరో రఘునాథపల్లి నవంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య**
అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా లక్ష్మీ తండా గ్రామానికి చెందిన బానోత్ సుధాకర్ తండ్రి పేరు భీమ్లా వయసు 25 సంవత్సరాలు కులము లంబాడ వృత్తి కిరాణా వ్యాపారం మరియు బెల్ట్ షాప్ నిర్వాహకుడు అను వ్యక్తిని బెల్ట్ షాప్ నడపవద్దని గౌరవ తహసిల్దార్ ముందు హాజరుపరచగా ఒక సంవత్సరం పాటు బెల్ట్ షాప్ నడపను అని ఒకవేళ నడిపినచో ఒక లక్ష రూపాయల జరిమానా చెల్లిస్తానని తహసిల్దార్ బాండ్ ఇవ్వడం జరిగినది. అయినప్పటికీ ఈనెల 26.11.2023 రోజున మరల 32 వేల రూపాయల మద్యంతో పట్టుబడగా రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది ఇట్టి విషయంలో రఘునాథపల్లి తహసిల్దార్ ముందు బానోత్ సుధాకర్ ను హాజరుపరచగా బాండ్ ఉల్లంఘించిన బానోత్ సుధాకర్ కు తహసిల్దార్ ఒక లక్ష రూపాయల జరిమానా చెల్లించని ఎడల జైలుకు వెళ్ళవలసి ఉంటుందని చెప్పగా సదరు బానోత్ సుధాకర్ ఒక లక్ష రూపాయల జరిమానా చెల్లించడం జరిగినది తెలిపారు.

# పోలింగ్ విధులను పకడ్బందిగా నిర్వహించాలి

## డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అన్ని వసతులు కల్పించాలి

## జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా





**భూపాలపల్లి, సూర్య ప్రతినిధి నవంబర్ 28 మేజర్ న్యూస్:**

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. మంగళవారం అంబేద్కర్ స్టేడియం లో సెక్టార్ అధికారులకు, పోలింగ్ అధికారులకు పోలింగ్ నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యల పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,లి ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించడంలో సెక్టార్ అధికారులు కీలక పాత్ర పోషిస్తారని , డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి అప్పగించడం నుంచి పోలింగ్ ముగిసిన తర్వాత రిసెప్షన్ కేంద్రంలో పోలింగ్ సామాగ్రి అప్పగించడం వరకు చురుకైన పాత్ర పోషించాలని అన్నారు.

అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, పోలింగ్ సిబ్బంది కోసం త్రాగునీరు, టాయిలెట్లు, పార్కింగ్, ఫస్ట్ ఎయిడ్ తో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, పోలింగ్ సిబ్బంది కి భోజన వసతులు కల్పించాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఈవిఎం యంత్రాలు, పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో ర్యాండమైజేషన్ ప్రక్రియ ప్రకారం పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవిఎం యంత్రాలను సరి చూసి అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం నుండి మాక్ పోలింగ్ నివేదిక, పోలింగ్ ప్రారంభం నివేదిక, ప్రతి 2 గంటలకు పోలింగ్ శాతం వివరాలను సకాలంలో అందజేసేలా సెక్టార్ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.పోలింగ్ అనంతరం పోలైన ఈవీఎం యంత్రాలు, ఇతర పోలింగ్ సామాగ్రి, నివేదికలను రిసెప్షన్ కేంద్రంలో అందజేయాలని, రిసెప్షన్ కేంద్రంలో పోలింగ్ కేంద్రాల వారిగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని, అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భూపాలపల్లి రిటర్నింగ్ అధికారి రమా దేవి , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేట్‌లో గెలుపు నాదే

## నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాను

## నర్సంపేట బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది

నర్సంపేట ప్రతినిధి : మేజర్ న్యూస్ (సూర్య ):

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, ప్రచారం లో ప్రజలు బ్రహ్మండం గా స్వాగతం పలికారని నర్సంపేటలో గెలుపు నాదేనని

నర్సంపేట బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణం లోని పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూగత 21 రోజులుగా ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని వారి ఆశీర్వాదం పొందానని,2018 విజయం సాధించిన ఆదరణ కంటే ఇప్పుడు ప్రతి పల్లెల్లో ప్రజలు ఘన స్వాగతం పలికారని,కేసిఆర్ ముఖ్యమంత్రి అయితేనే మరిన్ని పథకాలు వస్తాయని, నర్సంపేట నియోజకవర్గం లో విజన్ ఉన్న నాయకుడైన నన్ను మళ్ళి గెలిపించుకోవాలని ప్రజలు చూస్తున్నారని అన్నారు.ఖచ్చితంగా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే గా రెండో సారి మళ్ళి అసెంబ్లీ కి వెలుతా. గతంలో వచ్చిన మెజార్టీని అధిగమించి 51 వేల మెజార్టీతో విజయం సాధిస్తా,ప్రతి గ్రామానికి, తండాకు చేసిన అభివృద్ధి వివరించా, ప్రతి పల్లెకు కోటి రూపాయల వరకు నిధులు మంజూరు చేశానని



ఎమ్మెల్యే కాక ముందునుండి ఇప్పటి వరకు 670 కిలో మీటర్ల రోడ్లు తెచ్చాను,రైతులకు నకిలీ విత్తనాల బెడద లేకుండా చేశానని,రైతులకు మద్దతు ధర కోసం కష్టపడి అందించానని,

గత 60 ఏండ్లుగా ఎవరు చేయని విధంగా సాగునీటి రంగంలో పాకాల, రంగయ్య చెరువు నింపాను,గిరిజన సోదరులకు %=ాఖీ=% పట్టాలు అందిచాను,59 పల్లె దవాఖానలు తెచ్చాను,

450 పడకల హస్పటల్ తెచ్చాను, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు అటానామస్ గుర్తింపు తెచ్చాను,80 కోట్ల రుపాయల తో లక్ష మెట్రిక్ టన్నుల గోదాములను నిర్మించాం,56 కోట్ల రూపాయలు44వేల మంది రైతులకు పంట నష్టం అందించాను, కాంగ్రెస్ నాయకులు కూడా చెక్కులు తీసుకున్న వారిలో ఉన్నారని తెలిపారు.కరోనా సమయంలో ఫ్రీ ఐసోలేషన్ సెంటర్ ఏర్పాటు చేసిన మొదటి ఎమ్మెల్యే ను కూడా నేనే,8500యూనిట్ల రక్త సేకరణ జరిపి నర్సంపేట నియోజకవర్గం ప్రజలు రాష్ట్రంలో ఆదర్శంగా నిలిచారు, ఐదేళ్ల కాలంలో ఇప్పుడు తిరుగుతున్న నాయకులు ఎక్కడున్నారు. ఎలక్షను రాగానే మళ్ళి వచ్చారని,384 గ్రామాల్లో తిరిగాను ఎక్కడా ఏ సమస్య లేదని,నర్సంపేట నియోజకవర్గంలో ప్రతిపక్ష నాయకుడు మరోనేత ఇద్దరు ఒక్కటయ్యారు. నామీద విమర్శించే ముందు ఆత్మ పరిశీలన చేసుకోవాలి, స్థానిక ప్రజలు కోరుకునేది ప్రశాంతత, హత్యారాజకీయాలు కాదు. నాపై ఆరోపణలు చేసిన వారు మీరు జైలుకెందుకెల్లారో ముందు ప్రజలకు వివరించండి.నాపై ఆరోపణలు చేసిన నాయకులు ప్రతి పని అడ్డుకుని స్టే తెచ్చి అభివృద్ధి అడ్డుకున్నారు, అధికార ప్రతిపక్ష పాత్ర నేనే పోషించాను. చేసిన పనుల్లో తప్పులు ఉంటే సవరణ చేసుకునే అవకాశం ఇవ్వండని అన్నారు.నర్సంపేట పట్టణానికి కాంగ్రెస్ పార్టీ ఎమిచ్చింది, ముప్పై ఎండ్లుగా రాజకీయంలో ఉన్న వారు ఏమి చేశారో ప్రజలకు తెలపాలని, అభివృద్ధి చేసిన నన్ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని పెద్ది సుదర్శన్ రెడ్డి కోరారు.

## భవనం పైనుండి పడి ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగి మృతి

### మరో వ్యక్తికి తీవ్ర గాయాలు

**నర్సంపేట ప్రతినిధి : మేజర్ న్యూస్ (సూర్య ):**



పట్టణంలోని వరంగల్ రోడ్డులోని అవని హాస్పటల్ భవనం పై అంతస్తు నుండి మంగళవారం ప్రమాదవశాత్తు క్రింద పడి నర్సంపేట ఆర్టీసీ డిపోకి చెందిన విశ్రాంతి ఉద్యోగి జరుపుల మోత్యా (64) అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన లో మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. బంధువులు, స్నేహితుల తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మహేశ్వరం తండాకు చెందిన జరుపుల మోత్యా గత ఆరు సంవత్సరాల క్రితం ఆర్టీసీ నర్సంపేట డిపోలో కంట్రోలర్ గా పదవీ విరమణ పొందారు. డాక్టర్ ను చదివించిన తన పెద్ద కుమారుడు రాజేష్ తో కలిసి వరంగల్ రోడ్డులో అవని పేరుతో హాస్పటల్ ను ఏర్పాటు చేశారు. ఇటీవల హాస్పటల్ పై అంతస్తును నిర్మిస్తున్నారు. మంగళవారం దాని పనులను పర్యవేక్షిస్తున్న మోత్యాతో పాటు భోజ్యానాయక్ తండాకు చెందిన మరో భవన నిర్మాణ కార్మికుడు ప్రమాదవశాత్తు క్రింద పడడంతో మోత్యా అక్కడికక్కడితో ప్రాణాలు వదలగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. అతన్ని నర్సంపేటలోని ప్రైయివేట్ హాస్పటల్ కు అక్కడి నుండి వరంగల్ కు తరలించారు. మృతుడు మోత్యాకు భార్య జంపమ్మ, డా. రాజేష్, ఫిజియోథెరపీలో డాక్టర్ గా శిక్షణ పొందుతున్న సుభాష్ లున్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కోసం ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**పర్వతగిరి.నవంబర్28(మేజర్ న్యూస్ సూర్య)టీ–**

పర్వతగిరి మండలంలోని వడ్లకొండ, రోళ్లకల్, నారాయణపురం, సోమారం, చౌటపల్లి లలో వర్ధన్నపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అరూరి రమేష్ గెలుపు కోసం మెడిశెట్టి రాములు ఎన్నికల ఇంచార్జి ఆధ్వర్యంలో ఇంటిఇంటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి బిఆర్ఎస్ కు ఓటు వేసి అరూరి రమేషు ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఇప్పటి వరకు ఆయా గ్రామాలలో చేసిన అభివృద్ధిని ఓటర్లకు వివరించారు. మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదిస్తే మరిన్ని అభివృద్ధి పనులను చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ నాయకుల మాయ మాటలు ప్రజలు నమ్మవద్దని, మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి అరూరి రమేష్ ని ఆశీర్వదించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మెడిశెట్టి రాములు మాజీ జడ్పీటీసీ,ఎండీ. సర్వర్ జిల్లా కో. ఆప్షన్ మెంబెర్, కరిమిల్ల దుర్గారావు స్థానిక సర్పంచులు, ఎంపీటీసీ లు, బి ఆర్ ఎస్ అద్యక్షులు,ఎన్నిల ఇంచార్జీలు,మండల నాయకులు, మహిళలు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రేవూరి గెలుపు కోసం సోదరీమణుల ప్రచారం

సంగెం: నవంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య):వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 17 వ డివిజన్ గాడేపల్లి గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి గెలుపు కొరకై ఇంటింటి ప్రచార కార్యక్రమంలో రేవూరి ప్రకాష్ రెడ్డి ముగ్గురు సోదరీమణులు పాల్గొన్నారు. మరియు స్తంబంపల్లిలో రేవూరి కుమార్తె సునిత రెడ్డి ఈరోజు ఉదయం పరకాల నియోజకవర్గం వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 17 వ డివిజన్ గాడేపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి గారి గెలుపు కొరకై ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న రేవూరి ప్రకాష్ రెడ్డి గారి ముగ్గురు చెల్లెల్లు మరియు కడిదల కట్ట స్వామి యాదవ్( కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరంగల్ జిల్లా) మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకులు యూత్ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారుప్రచారంలో పాల్గొన్నారు. రేవూరి ప్రకాష్ రెడ్డికి ఓటువేసి ఎమ్మెల్యే గా గెలిపించాలని డివిజన్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కడిదల కట్ట స్వామి యాదవ్ మరియు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎన్నికల ప్రచార పర్వం

**మూగబోయిన ఎన్నికల ప్రచార రథాల మైకులు నిశ్శబ్దమైన పల్లెలు పట్టణాలు**

వర్ధన్నపేట నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య ): 2023 సాధారణ ఎన్నికల షెడ్యూల్ ను అక్టోబర్ 9న ఎన్నికల కమిషన్ ప్రకటించడంతో ప్రారంభమైన ఎన్నికల సమరంలో ఎలక్షన్ కమిషనర్ నవంబర్ మూడో తేదీన నోటిఫికేషన్ విడుదల చేసి అదే రోజు నుండి నామినేషన్లను స్వీకరణ ప్రారంభించడంతో వర్ధన్నపేట నియోజకవర్గం (107- ఎస్సీ )లో 26 మంది అభ్యర్థులు 40 నామినేషన్లు వేయగా నవంబర్ 13న నిర్వహించిన స్క్రూటీలో 8 నామినేషన్లు తిరస్కరించబడినాయి. మిగిలిన 32 నామినేషన్లకు 20 మంది అభ్యర్థులు బరిలో ఉండగా




నవంబర్ 15 వరకు ఉన్న ఉపసంహరణలో 8 మంది అభ్యర్థులు వారి నామినేషన్లను ఉపసంహరించుకోగా 14 మంది అభ్యర్థులు వర్ధన్నపేట నియోజకవర్గ బరిలో నిలిచినారు. వీరిలో ప్రధానంగా బీఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోగా ముగ్గురు అభ్యర్థులు వారి బలాబలాలను ప్రదర్శించి ప్రజలను ఓటర్లను చైతన్యపరిచి నాకంటే నాకే ఓట్లు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. నేటితో ప్రచారపర్వం ముగియడంతో 50 రోజులు ఓరెత్తిన ప్రచార రథాల మైకులు మూగబోయినట్లు అయినాయి ఇన్ని రోజులు దద్దరిల్లిన పట్టణాలు పల్లెలు ఒకసారిగా ప్రశాంత వాతావరణంలోకి వెళ్లినాయి. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలు ఏ అభ్యర్థికి పట్టం కట్టనున్నాయో డిసెంబర్ 3న జరిగే ఎన్నికల కౌంటింగ్ తో బయటపడనున్నాయి.



# టాప్ గేరు లో కారు

**సీరోల్ నవంబర్ 28: మేజర్ న్యూస్ (సూర్య)**

బిఆర్ఎస్ అభ్యర్థి రెడ్యానాయక్ గెలుపే లక్ష్యంగా నల్లెల్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు భారీ సంఖ్యలో ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ గడప గడపకు రెడ్యానాయక్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.మహిళలు, యువకులు, పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని డిజే పాటలతో నృత్యాలు చేస్తూ ఊరు మొత్తం తిరిగి ఓటును అభ్యర్థించారు.ప్రతిపక్షాలకు సారి- రెడ్యానాయక్ గెలుస్తుండు ఏడవసారి అనే నినాదంతో ర్యాలీ నిర్వహించి రెడ్యానాయక్ ను భారీ మెజారిట



# మురళి నాయక్ గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం..



కేసముద్రం,నవంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ గెలుపే లక్ష్యంగా మంగళవారం కేసముద్రం స్టేషన్ లోని బ్రహ్మంగారి తండా కిష్టాపురం లలో విస్తృత ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వివరిస్తూ, చేతి గుర్తుపై ఓటు వేసి డాక్టర్ మురళి నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకోవాలని కోరారు. బీఆర్ఎస్ నాయకుల మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దని ఈ సందర్భంగా వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వరరావు,పట్టణ అధ్యక్షులు రావుల మురళి,ఓలం రమేష్, మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండీ రఫీ ఖాన్, బాదా %శ్రీ%వత్ శంకర్, ఎండీ తాజోద్దిన్,తరాల సుధాకర్,రాంచందర్, బాదావత్ సుమన్, తౌర్య నాయక్,ఎలందర్,పిల్లి రమేష్, దాస్యం లక్ష్మణ్, అల్లం నిరంజన్,బానోత్ నరేశ్, ఎండీ నవాజ్ అహ్మద్,సేవల్,రాంచంద్రు, అగె వెంకన్న, బాల్ మోహన్, నరేశ్, పరకాల కుమార్, ఎండీ ఆలిం, బధ్య, జెలంపల్లి శ్రీను, నరసింహారెడ్డి, కుమార్, సుమన్, ఇస్లావత్ రాజు,వీరన్న,గుగులోత్ భీమ, దేవ, ప్రవీణ్, అరున్, సక్రు, సుమన్, సురేష్, కొమ్మాలు,అలి,గణేశ్, ఉమేశ్,రామోజి, బబ్లూ, తులసిరాం, అంగోత్ బాల, బానోత్ హనుమ,ప్రభు రాణి యూత్ కాంగ్రెస్ నియోజవర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్, తోట అఖిల్, మని, పాణి, శశి, రఫీ,సమీర్,హరిక్రిష్ణ, రవితేజ,భరత్,తరుణ్, జగదీష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలంతా ఏకమయ్యి గుండాలను గెలిపించండి

**– ముదిరాజ్ ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ వి. సదానందం ముదిరాజ్**



**నర్సంపేట ప్రతినిధి : మేజర్ న్యూస్ (సూర్య):** నియోజకవర్గం లోని బీసీలంతా ఏకమయ్యి నర్సంపేట బిఎస్పి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ గుండాల మదన్ కుమార్ ని గెలిపించాలని ముదిరాజ్ ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ వి. సదానందం ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మదన్ కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ 30 సంవత్సరాల తర్వాత బీసీలకు అవకాశం వచ్చిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రెడ్ల పాలనకు చెరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. బహుజనుల ఐక్యత,మన అందరికీ రాజ్యాధికారం కట్టబెడుతుందని ప్రతి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ అందరు కలిసి ఏనుగు గుర్తు కి ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బి ఎస్ పి నాయకులు బుర్రి సాగర్,మాసాని రమేష్ ,షణ్ముఖి రమ ,స్వప్న , తనుగుల శ్రీకాంత్ ,ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.

# కాట్రపల్లిలో రేవూరి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



సంగెం:నవంబర్28, మేజర్ న్యూస్(సూర్య):మండలంలోని కాట్రపల్లి గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ కి చెందిన మహిళలు రేవూరి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఇంటింటి ప్రచారంలో భాగంగా ఓటు వేసే విధానాన్ని ఈవిఎం ప్యాటు ద్వారా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి నర్మద రెడ్డి మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడియం గెలుపు కై బిఆర్ఎస్ నాయకుల బైక్ ర్యాలీ

జనగామ బ్యూరో రఘునాధపల్లి,నవంబర్ 28, (మేజర్ న్యూస్ సూర్య ) ఎన్నికల ప్రచారం నేటితో ముగియడంతో మండల కేంద్రంలో కడియం గెలుపు కోసం బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తలు నాయకులు టిఆర్ఎస్ జిందాబాద్ అంటూ నినాదాలు తీస్తూ బైక్ ర్యాలీని కొనసాగించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు బంధు సమితి సభ్యులు మారుజోడు రాంబాబు, మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్ లు మాట్లాడుతూ 30వ తారీకు జరగబోయే ఎలక్షన్లలో బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పోకల శివకుమార్, మాజీ వైస్ ఎంపీపీ మల్కాపురం లక్ష్మయ్య గౌడ్, జిల్లా నాయకులు గూడ కిరణ్, బిర్రు మధు, ద్యావరా యాకయ్య, మాజీ ఎంపీపీ దాసరి అనిత బుగ్గయ్య, నామాల బుచ్చయ్య, దుబ్బాక నాగేష్ గౌడ్, కుర్ర కమలాకర్ గౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి చేశా.... ఆశీర్వదించండి...



**ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్...**

కేసముద్రం,నవంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): సీఎం కేసీఆర్ ఆశీస్సులతో మహబూబాబాద్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేశా... పాలేరుగా పనిచేసి మీ రుణం తీర్చుకుంటా... కారు గుర్తుపై ఓటు వేసి మూడవసారి భారీ మెజార్టీతో గెలిపించి నన్ను ఆశీర్వదించండి అంటూ మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ ప్రజలను కోరారు. మండలంలోని ఉప్పరపల్లి, కిష్టాపురం,కట్టుగూడెంలో మంగళవారం బారాస శ్రేణులు విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ కు ప్రజలు కోలాటాలు, మంగళ హారతులతో స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. ఉప్పరపల్లి గ్రామంలో రోడ్ షో నిర్వహించగా ప్రజలు బారులు తీరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ... కాంగ్రెస్, బీజెపి పార్టీలు చెప్పే మాయమాటలకు మోసపోవద్దని, ఆయా పార్టీల వారు మీ వద్దకు వచ్చి ఓటు అడిగినప్పుడు అయ్యా మా గ్రామంలో రూ.8 కోట్లతో బీటీ రోడ్డు, రూ.50 లక్షలతో సిసి రోడ్లు, రూ.20 లక్షలతో గ్రామపంచాయతీ భవన నిర్మాణం, పిహెచ్సి సబ్ సెంటర్ కు కాంపౌండ్ వాల్, రూ. 22 లక్షల వ్యయంతో రైతు వేదిక భవనం,రూ.15 లక్షల వ్యయంతో స్మశాన వాటిక ఎవరు నిర్మించారు అని తల్లులు, అక్కలు, చెల్లెలు, అన్న, తమ్ముడు,అవ్వలు బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రశ్నించాలని కోరారు. మనసున్న మారాజు సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచి అన్నారు. అయ్యా పార్టీలో అన్నం పెట్టే రైతుకు సున్నం పెట్టే విధంగా ఆలోచిస్తున్నాయని, రైతులకు వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తారా... ? 24 గంటల విద్యుత్ అందిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తారా..? అని ప్రశ్నించి ప్రజల నుండి సమాధానం రాబట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మేనిఫెస్టో నిరుపేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు, గృహిణులకు,వృద్ధులకు, దివ్యాంగులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. ప్రజలు తమ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని, సీఎం కేసీఆర్ ను హ్యాట్రిక్ సీఎం చేయాలని శంకర్ నాయక్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ నీలం సుహాసిని దుర్గేష్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు మాదారపు సత్యనారాయణ రావు, ఆత్మ చైర్మన్ నెహ్రూ రెడ్డితో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందరూ ఒక్కటే కదులుతున్న గులాబీ దళం

**ఎన్నికలలో తిరుగులేని మెజారిటీతో గులాబీ జెండా ఎగురుతుంది.....**

**....గ్రామ శాఖ అధ్యక్షులుఆదిరెడ్డి**



నెల్లికుదురునవంబర్ 28 మేజర్ న్యూస్(సూర్య) ఎలక్షన్ కోడ్ వెలువడిన నుండినిరంతరం కొనసాగుతున్న ప్రచారాలలో ప్రజలందరూ ఒక్కటే జరిగిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఎన్నికలలో తిరుగులేని మెజారిటీతోమానుకోటగడ్డపై గులాబీ జెండా ఎగురవేస్తామని గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టిముక్కుల ఆదిరెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోగ్రామ శాఖ అధ్యక్షులు గొట్టిముక్కుల ఆదిరెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శివెన్నాకుల శ్రీనివాస్ తో కలిసి కారు గుర్తుకు ఓటెయ్యాలి అంటూఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలందరూఅభివృద్ధి వైపేఉన్నారని,మోసపూరిత వాగ్దానాలను,ఆశ పూరిత ప్రలోభాలకు ఓట్లు అమ్ముకోమని అంటున్నారని అన్నారు.ఎన్ని పార్టీలు వచ్చిన ఎంతమంది నాయకులువచ్చిన బిఆర్ఎస్ చేసిన అభివృద్ధిమరెవరు చేయలేదని,ప్రజలందరూ ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని కారు గుర్తుకు ఓటెయ్యాలని అన్నారు.ఓటుకు అర్హులైన వారందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని,ఓటు వేయడం బాధ్యతగా భావించాలని సూచించారు.ఈ కార్యక్రమంలోపట్టణ ప్రధాన కార్యదర్శిహెచ్ అశ్విన్, పులి రామచంద్రు,సలుగు శ్రీనివాస్, గుగులోతు కుమార్,బిచ్చ నాయక్,ఆకుల రమేష్,గడ్డం వెంకన్న,కందగట్ల వెంకటేష్,మస్కపురి రమేష్,తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ రోడ్ షోకుమద్దతుపలికిన మండలవాసులు



నెల్లికుదురు నవంబర్ 28 మేజర్ న్యూస్(సూర్య) శాసనసభ ఎన్నికలలో భాగంగా మహబూబాబాద్ శాసనసభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భూక్య మురళి నాయక్ చేసిన రోడ్ షోకు మద్దతుగా మండల వాసులు అత్యధిక సంఖ్యలో బైకు ర్యాలీగా మంగళవారం తరలి వెళ్లారు.అనంతరం డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్ మాట్లాడుతూ ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ ప్రభుత్వం గెలుస్తుందని,మానుకోట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేసి ఇందిరమ్మ రాజ్యం అమలుకాబోతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంఎన్నికల నేపథ్యంలో అమలుపరుస్తామన్న ఆరుగ్యారెంటీలను కాంగ్రెస్ విజయభేరి మోగించిన వెంటనే అమలులో ఉంటాయని అన్నారు.ఇప్పటికే కాంగ్రెస్ పార్టీకి వస్తున్న మద్దతు చూసికేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలు,పార్టీలు సైతంకాంగ్రెస్లో చేరుతున్నారని అన్నారు.ర్యాలీగా వెళ్లిన వారిలో కాసం రంజిత్ రెడ్డి,కుమ్మరి కుంట్ల మౌనేందర్,వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్,రత్నపురం యాకయ్య,గుండ్లపల్లి యాకయ్య,గూగులోతునరేష్,మద్ది రాజేష్,వెన్నం క్రాంతి,ఎర్రబెల్లి గూడెం సర్పంచ్ బొమ్మెర అశోక్, ఆకుల యాకసాయిలుగ్రామాల నాయకులుసుధాకర్, బాలకృష్ణ,పెరుమాండ్ల మల్లేశం, కార్యకర్తలు తదితరులు వెళ్లారు.

## జశ్వంత్ ఠాకూర్ కు దక్కిన అరుదైన అవకాశం

**గార్ల నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య)**



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం నాడు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి హుస్సేన్ నాయక్ గెలుపును కాంక్షిస్తూ ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీకి స్వాగతం పలికిన వారిలో గార్ల మండలం బిజెపి అధ్యక్షుడు జస్వంత్ ఠాకూర్ కు అవకాశం దక్కింది.ఈ సందర్భంగా జస్వంత్ ఠాకూర్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీ కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొంటూ పార్టీ కోసం కష్టపడుతన్న తన కు దేశ ప్రధానికి స్వాగతం పలికే అరుదైన అవకాశం దక్కడానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రామచంద్రరావుకి ఎమ్మెల్యే అభ్యర్థి హుస్సేన్ నాయక్ కు కన్వీనర్ బాలగాని గోపికృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

## భారీ బైక్ ర్యాలీతో మానుకోటకు చేరుకున్న కాంగ్రెస్ నాయకులు



గూడూరు నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): మంగళవారం మానుకోట జిల్లా కేంద్రంలో జరిగే బైక్ ర్యాలీ కోసం మంగళవారం గూడూరు మండలంలోనీ వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ గెలుపే లక్ష్యంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి, మానుకోట జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు,మండల యూత్ అధ్యక్షులు బొల్లి కొండ మధు ల ఆధ్వర్యంలో సుమారు500 బైకులతో గూడూరు మెయిన్ సెంటర్ నుండి ర్యాలీగా డాక్టర్ మురళి నాయక్ జిందాబాద్ చేతి గుర్తుకే మన ఓటు పెద్ద ఎత్తున నినాదాలతో మానుకోటకు చేరుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని, నిరుపేదల కష్టాలు తీరుతాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తారని నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేసి డాక్టర్ మురళి నాయక్ చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, మానుకోట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిట్టి వెంకన్న,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి,జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, గూడూరు ఉప సర్పంచ్ శివరాత్రి సంపత్,జిల్లా సహాయ కార్యదర్శి అర్రం వీరస్వామి,టౌన్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య, మాజీ అధ్యక్షులు ఎండి రసూల్,సినియర్ నాయకులు కన్నెబోయిన వెంకన్న,హెచ్చు శివ,వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు ఎంపీటీసీలు, సర్పంచులు, ముఖ్య నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం అధ్వర్యంలో ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ



**గార్ల నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య)**

ఇల్లందు నియోజకవర్గ సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గి కృష్ణ గెలుపును కోరుతూ సిపిఎం అధ్వర్యంలో మంగళవారం 100 ద్విచక్ర వాహనాల తో మండలంలోని ఇరవై గ్రామ పంచాయతీలలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రజల సమస్యల కోసం పోరాడుతున్న దుగ్గికృష్ణను అఖండమైన మోజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో సిఐటియు రాష్ట్ర నాయకులు పాలడుగు సుధాకర్ సిపియం జిల్లా మండల నాయకులు కందునూరి శ్రీనివాస్ కవితా భూక్య హరి వెంకటేశ్వర్లు జి.రాజారావు ఇమ్మిడి గోవింద్ సత్యవతి నాగమణి వీరాస్వామి ఉపేందర్ రెడ్డి ఎల్లయ్య లోకేశ్వరావు ఈశ్వర్ లింగం వీరభద్రం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు

**గార్ల నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య)**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేపు జరిగే అసెంబ్లీ ఎన్నికలకు మంగళవారం సాయంత్రం ఐదు గంటల నుండి మండలంలో 144 సెక్షన్ అమలులో ఉన్నదని స్థానిక ఎస్ ఐ వెంకన్న తెలిపారు. మండలంలో వాహన తనిఖీలు చేపట్టారు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఎన్నికల నియమ నిబంధనలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.సిబ్బంది శ్యామ్ మంగీలాల్ శ్రీనివాస్ బద్రు పాల్గొన్నారు.